



ముందస్తు వేడుకలు..


పర్యావరణహిత గ్రీటింగ్‌లతో ముశ్రీఫా విద్యార్థులు


మక్తల్‌లో కేక్‌ల కొనుగోలు

మక్తల్: పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో శనివారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కరస్పాండెంట్ తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ భాస్కర్ పాల్గొన్నారు. వేడుకల నేపథ్యంలో పట్టణంలోని బేకరీలు, స్వీట్‌హౌజ్‌లలో సందడి నెలకొంది. వట్టం రతన్‌కుమార్ గుప్తా ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో క్యాలెండర్ విడుదల చేశారు.

కోస్గి: ముశ్రీఫా ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పర్యావరణహిత గ్రీటింగ్ కార్డులతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం పుల్లప్ప పాల్గొన్నారు.

మాగనూర్: మార్గదర్శి విద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కరస్పాండెట్ నర్సిములు పాల్గొన్నారు.

నర్వ: నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో మండలంలో బేకరీల వద్ద సందడి నెలకొంది. అదేవిధంగా ఎస్‌ఐ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు.





మాలధారుల రాస్తారోకో

నారాయణపేట టౌన్ : అయ్యప్ప స్వామి పుట్టుకపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని గురుస్వామి ఓం ప్రకాశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీహెచ్‌పీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.నర్సింహులు, లింగం రాములు, గౌరవాధ్యక్షుడు క్యాతన్‌రఘునాథ్, తాటి నర్సప్పలు పాల్గొన్నారు.

మక్తల్: బైరి నరేష్‌పై పీడీయాక్ట్ నమోదు చేయాలని వీహెచ్‌పీ తదితర హిందు ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో తహసీల్దార్ తిరుపతయ్యకు వినతిపత్రం అందజేశారు. నరేష్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ కార్యవర్గ సభ్యుడు కొండయ్య, మాజీచైర్మన్ నర్సింహగౌడ్, పట్టణ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, కావాలి తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: బైరి నరేష్‌ను వెంటనే అరెస్టు చేసి పీడి యాక్ట్ నమోదుచేయాలని శనివారం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఊట్కూరులో రాస్తాకోరో చేపట్టారు. సీఐ సీతయ్య అయ్యప్పలతో మాట్లాడి రాస్తారోకో విరమింప చేశారు. రఘువీర్, వెంకట్రాములు, భానుచందర్, ఉపసర్పంచ్ గోపాల్ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

నారాయణపేట రూరల్ : మండలంలోని కొల్లంపల్లి కేశవ శిశుమందిర్ పాఠశాలలో శనివారం విద్యార్థులే ఉపాధ్యాయులై స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయులు వీరణ్ణ, మా జీ ఎంపీటీసీ బస్వరాజు, నర్సింహులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో మెలగాలి

నారాయణపేట రూరల్ : ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఏఎస్‌ఐ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో కళాబృందం అవగాహన సదస్సు నిర్వహించారు. అత్యవసర సమయంలో డయల్ 100, 1930టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. సురేందర్‌గౌడ్, శేఖర్, లింగన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఇద్దరిపై కేసునమోదు

మద్దూరు: మండలంలోని ఇద్దరు వ్యక్తులు హిందూ దేవుళ్లు అయ్యప్ప, శివుడు, విష్ణువులతో పాటు మాలధారులపై అభ్యంతరకర పోస్టులను సామాజిక మాధ్యమాల్లో పెట్టారని ఎస్‌ఐ సతీష్ శనివారం తెలిపారు. రెనివట్ల గ్రామానికి చెందిన మాల లాలు, పెదిరిపాడ్‌కు చెందిన జోగి కృష్ణలపై అయ్యప్ప సేవాసమితి, బజరంగదళ్, ఆర్‌ఎస్‌ఎస్, హిందుసంస్థల ప్రతినిధులు ఈ మేరకు ఫిర్యాదు చేశారని దీంతో వారిపై కేసునమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

స్తంభాలను ఢీకొన్న లారీ

మరికల్: కన్మనూర్ శివారులోని ఇటుక బట్టీలకు పొట్టు తీసుకెళ్తున్న లారీ రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలను ఢీకొట్టిన ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఘటనలో నాలుగు స్తంభాలు కిందపడ్డాయి. ఆ సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వెంటనే ఈ విషయం తెలుసుకున్న ట్రాన్స్‌కో సిబ్బంది రోడ్డుపై పడ్డ తీగలను తొలగించి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. శనివారం తీలేర్ ఫీడర్ నుంచి వ్యవసాయ మోటర్లకు విద్యుత్ సరఫరాను కొనసాగించారు.













ముందస్తు అరెస్టులు

నారాయణపేట టౌన్ : ఎస్‌ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి పిలుపున్విగా నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కౌన్సిలర్ ఎండీ.సలీం, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహిమూద్ ఖురేషి, యువజన పట్టణ అధ్యక్షుడు యూసుఫ్ తాజ్ ఉన్నారు.

మరికల్: ప్రగతి భవన్ ముట్టడికి తరలిన నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. నాయకులు రఘు, ఆంజనేయులు, మల్లేష్, అంజిరెడ్డిలు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

నారాయణపేట రూరల్ : మండలంలోని జాజాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు యూనిఫామ్స్‌ను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, టీచర్లు కనకప్ప, భానుప్రకాష్, నిర్మల పాల్గొన్నారు.

పరేడ్‌తో ఆరోగ్యం

నారాయణపేట రూరల్ : వీక్లిపరేడ్‌తో శారీరక ధృఢత్వాన్ని పొందుతామని ఆర్‌ఐ రాఘవరావు అన్నారు. సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు, హోంగార్డ్‌లకు వీక్లి పరేడ్ నిర్వహించారు. కృష్ణయ్య, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

దరఖాస్తులివ్వండి

కోస్గి: మైనార్టీలు 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ వెంకటయ్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని పత్రాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలన్నారు.

వాల్వ్ తొలగింపు

మరికల్: ఇటీవల మహేష్ అనే యువకుడి మృతికి కారణమైన మిషన్ భగీరథ ఎయిర్‌వాల్వ్‌ను సిబ్బంది శనివారం తొలగించారు. గ్రామస్తుల వినతి మేరకు అధికారులు రోడ్డుకు 50 ఫీట్ల దూరంలో ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.













బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు మరియు సంబంధిత వ్యక్తులకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం తిప్పడంపల్లి గ్రామానికి చెందిన కీ॥శే॥ కరణ్ సింగ్ ఠాకూర్ గారికి నా క్లయింట్ కల్పన గౌర్ (సోలాపూర్, మహారాష్ట్ర) గారు కూతురు మరియు శక్తి సింగ్ గౌర్, జ్యోతి చౌహాన్, సంధ్య రాణి, సీతా పవార్, నారాయణ సింగ్ ఠాకూర్, అనురాధ సింగ్ ఠాకూర్, సాక్షి ఠాకూర్, శివాని ఠాకూర్ మొదలగు వారము చట్టబద్ధంగా మొదటి శ్రేణి వారసులుగా ఉన్నాము. మా తండ్రి కీ॥శే॥ కరణ్ సింగ్ ఠాగూర్ చనిపోయే నాటికి స్థిరాస్తి వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండలం, తిప్పడం పల్లి గ్రామంలో ఉన్న వ్యవసాయ పొలం సర్వే నంబర్ 159, 160, 161, 162, 163లలో గల మొత్తం భూమి 42 ఎకరములు కలదు. మా తండ్రి చనిపోయిన తర్వాత పైన తెలిపిన పట్టా భూములకు మేము వారసులం అయినందున మాకు చట్టబద్ధంగా సంక్రమించింది. ప్రస్తుతం ఇట్టి భూములు తాత్కాలికంగా నారాయణ సింగ్ ఠాకూర్ తండ్రి కరణ్ సింగ్ ఠాకూర్, అనురాధ సింగ్ ఠాగూర్ భర్త రమేష్ సింగ్ ఠాకూర్, సాక్షి ఠాకూర్ తండ్రి రమేష్ సింగ్ ఠాకూర్, శివాని ఠాగూర్ తండ్రి రమేష్ సింగ్ ఠాకూర్ మొదలగు వారి పేరు పైన రెవెన్యూ రికార్డులలో తాత్కాలికంగా నమోదు చేయబడి ఉన్నాయి. ఇట్టి వ్యక్తులు రెవెన్యూ రికార్డులలో తమ పేరును ఆధారంగా చేసుకుని మూడవ వ్యక్తికి అమ్మడానికి ప్రయత్నం చేయుచున్నారు. ఇది ఉమ్మడి కుటుంబ ఆస్తి అయినందువలన నా క్లయింట్ చట్టబద్ధంగా వాటా కలిగి ఉన్నది. కావున ఎవరైనా వ్యక్తులు ఇట్టి భూములను కొనడానికి ప్రయత్నం చేసినట్లయితే ఇట్టి కొనుగోలు చెల్లనేరదు. కావున నా క్లయింట్‌ను సంప్రదించకుండా జరిగే ఎలాంటి బదలాయింపులు చట్టబద్ధంగా చెల్లనేరవు. కావున కొనుగోలుదారు జరిగే పరిణామాలకు పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుంది. నా క్లయింగ్ చట్టబద్ధ హక్కు కోసం కోర్టులో దావావేయడానికి సిద్ధంగా వున్నది. కావున కొనుగోలుదారులు ఎవరైనా ఉన్నట్లయితే పై విషయాన్ని గమనంలోకి తీసుకుని నా క్లయింట్ లేదా న్యాయవాదిని సంప్రదించవలసిందిగా తెలియజేయడమైనది.

సం/- **K.GOPAL** Advocate
Enrl.No.AP/382/2002
Tandur, Vikarabad District.
Cell No. 9676913032,
8880329777, 8308362255